తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 07 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 05 జనవరి 2025


## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని

# కాంగ్రెస్



- గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం

వివరాలు 2లో



## వ్యవసాయ భూములకే

# రైతు భరోసా

- 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12 వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లు,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్

వివరాలు 2లో

## కేసీఆర్ దేశాన్ని శాసించే

# రోజులు మళ్ళీ వస్తాయి

- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్,జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని .. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతు న్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబం ధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు

వివరాలు 2లో

# హైడ్రా మరో కీలక నిర్ణయం

- సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్



**హైదరాబాద్,జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నా 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను

వివరాలు 2లో

## ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ...

- 'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




## బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై

# మంత్రి పొన్నం సమీక్ష....

- బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శాఖాపరమైన బడ్జెట్ సన్నాహక సమావేశం



**హైదరాబాద్,జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**గత బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు, అమలు తదితర వాటిపై బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ బడ్జెట్ పై శాఖాపరమైన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అధికారులను బడ్జెట్ కి కేటాయించే అంశాలపై తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ లో అమలు చేస్తున్న పథకాలను చేయూత ద్వారా వాటికి కేటాయించే బడ్జెట్ ప్రతిపాదనల పై పలు సూచనలు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిందని దానిని మెనూ ప్రకారం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో పాఠశాలలు

వివరాలు 2లో

## చైనాలో హెచ్ఎంపీవీ

# వైరస్ వ్యాప్తి

- ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే






## తొలి జాబితాను విడుదల

# చేసిన బీజేపీ పార్టీ

**న్యూఢిల్లీ,జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే 29 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు ఫస్ట్ లిస్ట్‌ను శనివారం రిలీజ్ చేసింది. న్యూ ఢిల్లీలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ పర్వేశ్ వర్మను బరిలోకి దింపింది. ఇక ఇటీవలే ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఢిల్లీ మాజీ మంత్రి కైలాశ్ గెహ్లాట్‌కు తొలి జాబితాలో చోటు దక్కింది. ఆయన్ని బిజ్వాసన్ స్థానం నుంచి పోటీకి దింపింది. కరోల్‌బాగ్ నుంచి దుశ్యంత్ చౌటాలా, రాజౌరీ గార్డెన్ నుంచి మాజిందర్ సింగ్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ పోటీ చేయబోతున్నారు.

## ప్రజాప్రతినిధుల క్వార్టర్లకు నోటీసులు

**హైదరాబాద్,జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయా లంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్ గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడిం చారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్స్టిరీషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని , మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.

## చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి

**- ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే**




**హైదరాబాద్,జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతు ంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. వృద్ధులు, బలహీన మైన రోగనిరో ధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

## హైడ్రా మరో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

**- కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం–కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

## వ్యవసాయ భూములకే రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్య మైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వాహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

## ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీల భర్తీ...

- 'ఫైర్' డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని 'టీజీ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ 'లో శనివారం జరిగిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించింది. భర్తీ ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియామక పత్రాలను అందజేస్తున్నాం. ఈ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. హోంశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు' అని పేర్కొన్నారు. 'అగ్నిమాపక శాఖా సిబ్బంది సేవలు అభినందనీయం. ముఖ్యంగా ఖమ్మంలో వరదలు తలెత్తినప్పుడు వీరు కీలకంగా వ్యవహరించారు. ఎక్కడ విపత్తు తలెత్తినా మేమున్నామంటూ రంగంలోకి దిగి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. అన్నగా.. పెద్దన్నగా నిలుస్తున్నారు' అని ప్రశంసించారు. ' ఏడాది వ్యవధిలోనే అగ్నిమాపక శాఖకు సంబంధించిన విభాగాల్లో 878 మందిని రిక్రూట్ చేశాం. రాబోయే రోజుల్లో ఈ శాఖను మరింత బలోపేతం చేస్తాం. అగ్నిమాపక శాఖ సిబ్బందిపై గురుతర బాధ్యత ఉంది. విపత్తులు తలెత్తినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండాలి' అని సూచించారు. '4 నెలల కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్లకు అభినందనలు ఉద్యోగాల్లో చేరిన తర్వాత నీతి, నిజాయితీగా వ్యవహరించాలి. మీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి' అని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, ఫైర్ డీజీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై మంత్రి పొన్నం సమీక్ష...

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభం అయ్యేలోపు వారికి అందించే యూనిఫామ్స్ , పుస్తకాలు ఇతర వస్తువులు అందించాలన్నారు. బీసీ గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ఇప్పటికే గీతా కార్మికుల కోసం 10 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ జరిగిందని దానిని అధిక మొత్తంలో పెంచుతామన్నారు. ఇప్పటికే సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన విధంగా మోడ్రన్ దోభీఘట్ లు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కుల వృత్తులకు ప్రాధానత్య ఇవ్వాలని సూచించారు. కుల వృత్తులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కుమ్మరి వృత్తి వారి నుండి అధునాతన వస్తువులు మట్టి పాత్రలు కప్స్ , వాటర్ బాటిల్స్ తయారు చేసి మట్టి పాత్రల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 17 వ తేదిన మరోసారి సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ ప్రతిపాదనల పై మరోసారి చర్చించనున్నారు.సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్,కమిషనర్ బాల మాయాదేవి ,గురుకుల సెక్రటరీ సైదులు ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెన్షనర్లకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

**● డైరీ-2025, క్యాలెండర్ ఆవిష్కరణ ● రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్**





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తమ మానిఫెస్టో లో పెన్షనర్లకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్,వరంగల్ జిల్లా శాఖ కమిటీ అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ, వరంగల్ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు ఆధ్వర్యంలో యస్ టి ఓ కార్యాలయం వరంగల్ ( జి డబ్ల్యూ ఎం సి) ఆవరణలో డైరీ, కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఓ బి సతీష్ కుమార్, ఎటిఓ కవిత, ట్రెజరీ సిబ్బంది తో పాటు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సదానందం, గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు జి నరసింహా రాములు, బ్లా చిప్ హనుమకొండ మేనేజర్ రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పెట్టిన పెన్షనర్స్ డిమాండ్ లు వెంటనే పరిష్కరించాలని, పి ఆర్ సి నీ జూలై 2023 నుండి ప్రకటించి, ఆర్థిక లాభం నగదు గా అందించాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇన్క్రిమెంట్లు మంజూరు చేసి పెన్షనరి ప్రయోజనాలు కల్పించాలని, మార్చి 2024 నుండి పదవీ విరమణ పొందిన వారి పెన్షనరి ప్రయోజనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న డి ఆర్ లను విడుదల చేయాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. యస్ టి ఓ బి సతీష్ కుమార్, ఎ టి ఓ కవిత మాట్లాడుతూ.. సంఘ పక్షాన ఏ సమస్య అయిన మా దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని, ఈ మేరకు హామీ ఇచ్చారు.

# SGPAT ఆధ్వర్యంలో నూతన సంవత్సర-2025 డైరీ ఆవిష్కరణ

**● పెన్షనర్లను సన్మానించిన SGPAT నాయకత్వం**





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ నర్సంపేట యూనిట్ పక్షాన యస్ టి ఓ నర్సంపేట కార్యాలయంలో యూనిట్ అధ్యక్షులు కందుకూరి సురేందర్ ఆధ్వర్యంలో 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రు సుధీర్ బాబు, యన్ సదానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట యూనిట్ సహా అధ్యక్షులు అంబటి రాజెల్లు, ఆర్థిక కార్యదర్శి అక్కపెల్లి శ్రీనివాస్, సభ్యులు కక్కెర్ల కృష్ణమూర్తి, జిల్లా సంఘ సలహాదారు గుంటి రామచందర్, జిల్లా కమిటీ సభ్యులు కేషోజు లక్ష్మయ్య,జి నరసింహా రాములు, బందేల రామస్వామి, కె సత్యనారాయణ లతో పాటు 20 మంది కార్యకర్తలు పాల్గొనగా.., యస్ టి ఓ ఆడిటర్ విష్ణువర్ధన్, సిబ్బంది పాల్గొని సంఘ 2025 డైరీ, కేలండర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సీనియర్ పెన్షనర్ అంబటి రాజెల్లుని శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథి గా పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ.. మార్చి 2024 నుండి రిటైర్ అయిన వారికి గ్రాట్యుటీ, కముటేషన్ తో పాటు జి పి ఎఫ్, జి ఐ ఎస్, టి యస్ జి ఎల్ ఐ తదితర పెన్షనరి ప్రయోజనాలు నేటికీ విడుదల చేయకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న పి ఆర్ సి అమలు, పాత పెన్షన్ విధానం, హెల్త్ కార్డుల పై కార్పొరేట్ హాస్పిటల్స్ లో నగదురహిత వైద్యం, స్పెషల్ టీచర్ సర్వీస్ కు నోషనల్ ఇంక్రిమెంట్ లు మంజూరు చేసి పెన్షనరి ప్రయోజనాలు కల్పించడం తదితర డిమాండ్ ల తో పాటు డిఆర్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్స్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సహకరించాలని యస్ టి ఓ సిబ్బంది నీ కోరారు.

# టేకుమట్ల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన నేరెళ్ల రామకృష్ణ గౌడ్



**టేకుమట్ల, జనవరి 04(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మండల కార్మిక శాఖ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సేవ చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొంగోని నరేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్ గౌడ్ ఉపాధ్యక్షులు అంబుల కుమార్ యాదవ్ కార్యదర్శి ఆకునూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ ఈసీ మెంబర్‌గా వేణుగోపాల్ గౌడ్



**అశ్వారావుపేట,జనవరి 04(పిసిడబ్ల్యూ న్యూస్):** పబ్లిక్ పర్ సోషల్ జస్టిస్ తెలంగాణ ఈసీ సభ్యునిగా సామాజిక వేత్త వేణుగోపాల్ గౌడ్ ను నియమిస్తున్నట్లు చైర్మన్ మాధవరావు తెలిపారు, ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తనకిచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి సమాజంలో మార్పు తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించేందుకు కృషి చేస్తానని, బాధితులకు న్యాయం జరిగేలా పోరాడుతానని తెలిపారు.

# రహదారి విస్తరణ పనులు ప్రారంభం





**బయ్యారం,జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ముత్యాలమ్మ గూడెం నుంచి బయ్యారం వరకు రహదారి విస్తరణ పనులు చేపడుతున్న సందర్భంగా రోడ్డు విస్తరణకు ఆర్.అండ్.బి డిఇ ,ఏఇ తమ సిబ్బందితో కలిసి రోడ్డు విస్తరణ కు అడ్డంకులు ఎక్కడ ఉన్నాయో అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవాలో అంచనా వేసుకుంటూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోడ్డు ,ఎస్ సి కాలనీ మీదుగా గాంధీ సెంటర్ , యూనియన్ బ్యాంక్ నుండి భద్రాద్రి మహబూబాబాద్ రోడ్డు వరకు కొలతలతో మార్కింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులు మాట్లాడుతూ, రోడ్డు పనులలో భాగంగా ప్రస్తుతం 12 అడుగుల మేర ఉన్న రోడ్డును 40 అడుగులకు విస్తరించనున్నట్లు, ప్రధాన కూడళ్లలో రోడ్డు 50 అడుగుల వరకు రోడ్డు విస్తరణ చేయనున్నట్లు డిఇ శ్యామ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ అనిల్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, విరబోయిన సంపత్,పగడాల శ్రీనివాస్,సూరం సుధాకర్ రెడ్డి, మంద నాగరాజు, చెరుకుపల్లి నర్సయ్య,గుంజ వీరస్వామి, బరిగేలా ఉపేందర్,ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# సైబర్ క్రైమ్ మూఢ నమ్మకాలపై అవగాహన కార్యక్రమం





**హసన్‌పర్తి : జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీస్ కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా నాగారం గ్రామంలో ఏసిపి ఖాజీపేట డివిజన్, పి. తిరుమల్ ఆధ్వర్యంలో హసన్పర్తి ఇన్స్పెక్టర్ వి. చేరాలు, కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై మరియు పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించడం జరిగింది, ఈ తనిఖీల అనంతరం ప్రజలను ఉద్దేశించి ఏసీపీ ఖాజీపేట మాట్లాడుతూ మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రత వారోత్సవాలు సైబర్ క్రైమ్, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించడం జరిగిందని హసన్ పర్తి సీఐ వి. చేరాలు తెలిపారు.

# పరకాల ఎరువుల దుకానులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి



**పరకాల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శనివారం రోజున పరకాల పట్టణంలోని పలు ఫర్టిలైజర్స్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసే క్రమంలో ఎరువులు పురుగు మందులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ అయిపోయి రబీ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో రైతులకు ఎరువుల కొరతను నియంత్రించే నేపథ్యంలో హనుమకొండ జిల్లా పరకాల పరిధిలోని అలాట్మెంట్ అయినా ఎరువులను ఇతర జిల్లాలకు హెూల్సేల్‌లో అమ్మకూడదని ఫర్టిలైజర్ షాప్ యజమానులకు తెలియపరుస్తూ రైతులు తప్ప కుండా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఆధార్ కార్డుతో కొనుగోలు చేసుకోవాలని కోరారు.

# మంత్రులకు కొండ సురేఖ, దామోదర రాజనర్సింహను నూతన సంవత్సర శుభాకాంక్షలు

**● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**వెల్గటూర్, జనవరి 04 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖను, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సిమాను సచివాలయంలో శనివారం ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 10వ తారీఖున వైకుంఠ ద్వార దర్శనానికి,జరిగే ముక్కోటి ఏకాదశి కళ్యాణానికి రావాలని ఆహ్వాన పత్రికను ఆలయ అధికారులతో మరియు అర్చకులు కలిసి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించి అర్చకులు ఆశీర్వదించారు. అనంతరం ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహాకు ధర్మపురి నియోజకవర్గ వైద్య సంబంధించిన సమస్యలను విన్నవించి పరిష్కారానికి తగిన సహాయ సహకారాలు అందించాలని విప్ ఆయనను కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.



# కోరుట్లలో దొంగల బీభత్సం

**జగిత్యాల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి జాతీయ రహదారిపై గల వరుసగా మూడు దుకాణాల షెటర్లు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. దగ్గరలో గల సీసీకెమెరా ఫుటేజ్ చూస్తే ఇద్దరు వ్యక్తులు ముసుగులు వేసుకుని ఉన్నట్టు కనిపించాయి. ఎస్ఐ శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని సిసి ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు. విచారణ చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.







# పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాహత్ పర్వీన్, నేతలు



**హనుమకొండ ప్రతినిధి: జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రథసారథి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లో శనివారం మాజీ గ్రేటర్ సిటి కాంగ్రెస్ ప్రెసిడెంట్ కేదారి శ్రీనివాస్, రాహత్ పర్వీన్ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి 11 డివిజన్ కాంటెస్ట్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థులు కందికొండ చిన్ని రాజు, సందెల విజయ్, కత్తుల కవిత, గుజ్జుల శ్రీనివాస్, మొహమ్మద్ జమీరుద్దీన్ డిస్టిక్ మైనారిటీ వైస్ చైర్మన్, హనుమకొండ, వరంగల్, రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు మాజీ మంత్రి కొప్పుల నూతన సంవత్సర శుభాకాంక్షలు



**వెల్గటూర్, జనవరి 04 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** బీ.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్.ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం హైదరాబాదులో మాజీ ఎం.పీ వినోద్ కుమార్, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్ట మధు, సంకే రవిశంకర్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నడుమ కేఆర్ దిలీప్ రాజ్ జన్మదిన వేడుకలు



**హసన్‌పర్తి, జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ జన్మదినం సందర్భంగా హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 1000 మంది విద్యార్థులకు పరీక్ష పాడ్ లను బహుకరించి.. అనంతరం విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన గడ్డం వరుణ్. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ దిలీప్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృధా ఖర్చులు చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే పాడ్ లను అందించామని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, సీనియర్ నాయకులు రాయికంఠి సుధాకర్, యుగంధర్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, హసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సుధాకర్, ఎర్రగట్టుగుట్ట దేవస్థాన పాలక మండలి సభ్యులు చల్లా సుమంత్, యూత్ నాయకులు నాగరాజు, మురళీ, రాజేష్, వంశీ, హరీష్, చింటూ, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

**- గిరిజన ఆశ్రమ పాఠశాల సందర్శన**



**అశ్వరావుపేట, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** అశ్వరావుపేట. మండల పరిధిలోని అనంతారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రభుత్వ అధికారులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న మెనూ సక్రమంగా అందిస్తున్నారా లేదా అని విద్యార్థుల ద్వారా సమాచారం తెలుసుకున్నారు అలాగే ఈ సంవత్సరం నుంచి ఇంగ్లీష్ మీడియంలో బోధిస్తుండగా విద్యా విధానాన్ని పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న వసతుల గురించి తెలుసుకొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలో పర్యటించి రోడ్డు విస్తరణలో భాగంగా కరెంట్ స్తంభాల మార్పిడి గురించి విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది జంగారెడ్డిగూడెం రోడ్డులో గలఓ ప్రార్థన మందిరాన్ని సంఘస్తుల ఆహ్వానం మేరకు సందర్శించారు ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి వారి సమస్యలు వివరించారు వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పోలీస్ శాఖతో సమీక్ష ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ . స్థానిక సీఐ కరుణాకర్ . ఎస్ఐ యతాతి రాజు తో ప్రత్యేకంగా భేటీ అయి శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు.



## డాక్టర్ హనుమండ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు





**తొర్రూరు ప్రతినిధి, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ హనుమాన్ల రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక దర్శనం చేసుకొని పూజలు చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు ఝాన్సీ రాజేందర్ డి దంపతులతో పాటు వారి బంధుమిత్రులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలోని అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి అభిషేకం ఆరాధన చేయడంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ తన మామగారు అయిన డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం కోసం తాను ప్రత్యేక శ్రద్ధ చూస్తామని హామీ ఇచ్చారు. భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారి ఆశీస్సులతో ఆశీర్వాదాలు పొందటం ఎంతో సంతోషదాయకమని అన్నారు. దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణకు ప్రభుత్వం సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం ఆల యంలోతోపాటు ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని తన సంకల్పాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అనేక మంది పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో పాటు సందడి వాతావరణం నెలకొన్నది.

## కాంగ్రెస్ బహిష్కృత నేత.. జర్నలిస్టుకు బెదిరింపులు

**బయ్యారం, జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం బయ్యారం మండలం బాలాజీ పేట శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ ఆ శాఖకు సంబంధించిన బత్తిని రామ్మూర్తి పార్టీకి విరుద్ధంగా, వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొంటున్నారని మండల,జిల్లా స్థాయిలలో చర్చించి ఆ వ్యక్తినీ పార్టీ నుండి బహిష్కరిస్తూ, పత్రికా ప్రచురణార్థం విలేకరులకు (లేఖ ద్వారా) , సమాచారం ఇవ్వడం, పలు వార్త రావటం తెలిసినదే.ఆ వార్త రాసినందుకు సదరు జర్నలిస్టు పల్లెవాణి మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వినయ్ ని బహిష్కృత కాంగ్రెస్ నేత బెదిరింపులకు పాల్పడుతున్నాడనీ, అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ,వృత్తిని అవమానిస్తున్నాడని,స్థానిక పోలీస్ స్టేషన్ లో జర్నలిస్టు వినయ్ ఫిర్యాదు చేశారు.. ఈ విషయంలో అధికార పార్టీ (కాంగ్రెస్) గ్రామ శాఖ అధ్యక్షుడు బహిరంగ ప్రకటన ద్వారా జర్నలిస్టులకు ప్రచురణార్థం సమాచారం తెలియపరచడంతో రిపోర్టర్ గా తన విధిని నిర్వహించానని వినయ్ చెప్పిగా వినకుండా వినయ్ ని బహిష్కృత కాంగ్రెస్ సభ్యుడు బత్తిని రామ్మూర్తి దూషించాడని ఆవేదన వ్యక్తం చేశాడు.సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులో వార్తలు పెడు తున్నావని,నా గురించి వార్తలు రాస్తావా అని, రిపోర్టర్ ను బెదిరించడం పై తోటి జర్నలిస్టులు తొల గించిన వాడిని వదిలిపెట్టి రాసిన వాడిని బెదిరించటం ఏమిటంటూ ఆ నాయకుడి పై మండిపడ్డారు.

## విద్యార్థులకు విద్యా వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్లపల్లి, జనవరి 4 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని కొరకిశాల మోడల్ స్కూల్లో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. ప్రభుత్వ గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు విద్యా వైద్యంతో పాటు ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా రాష్ట్రంలోని అన్ని హాస్టల్స్ మెస్ చార్జీలు 40 శాతం పెంచడమే కాకుండా హాస్టల్లోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రులు ఎమ్మెల్యేలతో సహా ప్రభుత్వ అధికారులను కూడా నేరుగా వెళ్లి సమస్యలు పరిష్కరించి అన్ని వసతులను కల్పించే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో. నేడు మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్, కు రావడం జరిగిందని, మోడల్ స్కూల్ విద్యార్థులకు కలెక్టర్ తో కలిసి బ్లాంకెట్స్, బెడ్ షీట్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యపై ప్రత్యేక దృష్టి సారించారని. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రభుత్వ గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులను కేసీఆర్ పట్టించుకున్న పాపాన పోలేదని. మెస్, డైట్ చార్జీలు పెంచలేదని, ఆ ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అ ది రో వి ా ం చా ల ని ఆకాక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలు పొందాలని సూచించారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాల న్నారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నతంగా స్థిరపడి తల్లిదం డ్రులకు, విద్య నేర్పిన గురువులకు, జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆయన వెంట ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, పి ఎస్ ఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు, మంద రవీందర్, బండి సుదర్శన్, పోల్నేని లింగారావు, క్యాతరాజు రమేష్, ప్రభుత్వ అధికారులు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేజీబీవీ పాఠశాలలో కరువైన విద్యాబోధన..!

- సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి
- కేజీబీవీలో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం జరగకుండా సమయానుకూలంగా విద్యను అందించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్




**ఖమ్మం, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** కేజీబీవీ పాఠశాలలో విద్యను బోధించే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్క రించాలని చేస్తున్న సమ్మెతో విద్యాబోధన కరువైందని, వెంటనే ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించి కేజీబీవీ లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం జరగకుండా సమయానుకూలంగా విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం నగరం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో నగర నాయకులు వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యాబోధన కరువైందని, ఎస్ఎస్ఏ ఉద్యోగులు గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వారి డిమాండ్లకు పరిష్కారం చూపి కేజీబీవీ పాఠశాలలో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో డబ్బు కట్టి చదువించుకోలేకనే కేజీబీవీ పాఠశాలలో తలిదండ్రులు తమ విద్యార్థులను చేరుస్తున్నారని అన్నారు. ఏదో తాత్కాలిక పద్ధతిలో ప్రభుత్వ ఉపాధ్యాయులను పంపి పాఠాలు చెప్పిస్తున్నారు కానీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యను అందించడంలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు ఎస్ఎఫ్ఐ ప్రత్యక్ష పోరాటాలకు దిగుతోందని హెచ్చరించారు. నగర నాయకులు ఉదయ్, మనోజ్, త్రినాథ్, పూజ, సింధు, స్వాతి, నేహ, మహేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్లో ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతులు కలా ప్రదర్శనను విజయవంతం చేయండి...

- ప్రపంచంలో అతి పెద్ద సాంస్కృతిక విప్లవం
- సాంస్కృతిక ఉద్యమాల ద్వారా రాజ్యాధికారం సాధించివచ్చు
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్...



**కేశవపట్నం, జనవరి 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేశవపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఉన్నటువంటి మహిళ డప్పు కళాకారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఫిబ్రవరి (7)న హైదరాబాద్ లో జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు అనే కళా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడంతో ఆనందంగా డప్పు కొడుతూ దరువు వేస్తూ, ఘన స్వాగతం పలికి మేము సైతం ఆ గొప్ప కార్యంలో పాల్గొంటామని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) జిల్లా కళా నాయకులు పుల్ల వెంకన్న డప్పు మాస్టర్ అందాసి డప్పు నారాయణ అంబాల శ్రీరామ్ములు పాల్గొన్నారు.

## ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి

**టేకుమట్ల, జనవరి 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం, ఆశిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి మహేందర్ తండ్రి కీ.శే.జెట్టి రాజయ్య మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపట్టం వద్ద నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎన్నికల్లో ప్రభుత్వం తీరును ఎండగడుతూ ప్రజల్లోకి కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని 24 గ్రామ పంచాయతీలు తొమ్మిది ఎంపిటిసిలను ఒక జడ్పిటిసిని మండల ఎంపీపీని బిఆర్ఎస్ కైవసం చేసుకోవాలని అన్నారు.నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ కష్టపడి పనిచేసి గెలవాలని వారికీ దిశా నిర్దేశం చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట మండల పార్టీ ప్రెసిడెంట్ సట్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లా రెడ్డి, కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ సర్పంచ్ లు మహేష్, నల్లబెల్లి రవీందర్, పున్నం చంద్రయ్య, మాజీ కో ఆప్షన్ తదితరులు పాల్గొన్నారు



# ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో బ్రెయిలి 216వ జయంతి

**● ముఖ్య అతిథి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 4,(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలోని అంధుల విద్య అభివృద్ధి కోసం నిరంతరం కృషి ప్రత్యేక లిపిని కనిపెట్టి,అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రేయిలీ అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలి 216 వ జయంతి పురస్కరించు కొని ఈ రోజు కమలనగర్ భాస్కరరావు భవనంలో జిల్లా అధ్యక్షుడు కె.చంద్రమోహన్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు కె వెంకట్ పాల్గొని లూయిస్ బ్రెయిలి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం కల్పన నిరాజారెడ్డి , కార్యదర్శి కె నాగలక్ష్మి కేక్ కట్ చేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ మాట్లాడుతు లూయిస్ బ్రేయిలీ 1809 సం. జనవరి 4 న పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెనె బ్రెయిలీ దంపతులకు జన్మించారాని బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళు కోల్పోయినారు, అంధుడిగా పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలలో బ్రెయిలి చదువుకున్నారు.ప్రపంచం జనాభాలో నాటికి సుమారు 49.1మిలియన్ల మంది అందులు ఉన్నారు.1990 లో 34.4శాతం ఉంటే 2020 నాటికి 49.1శాతనికి అందుల జనాభా పెరిగిందన్నారు 2020నాటికి అందత్వాన్ని నీవారించాలని డబ్ల్యూ



హెచ్ ఓ ప్రారంభించిన విజన్ 2020 లో భారత ప్రభుత్వం చేరింది. ప్రపంచంలోనే అత్యధిక అంధులు ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బాల్యంలో అంధత్వం రాకుండా నీవారించడం, ఇండియా లో వక్రీభావన లోపం వలన అంధత్వం రాకుండా చర్యలు తీసుకోవడం. ప్రపంచ జనాభాలో మూడింటా రెండు వంతుల మంది అందులు. అభివృద్ధి చెందిన దేశాల్లో నివసిస్తున్నారు. పిల్లలలో అంధత్వం పెరుగుదలకు నివసిస్తున్న ప్రాంతం, కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితి కారణం అవుతుంది.మన దేశంలో 15 మిలియన్ల మంది అంధులున్నారు.మరో 70 మిలియన్ల మంది ఎదో ఒక రకమైన దృష్టిలోపం కలిగి ఉన్నారు.వీరిలో 0.24 మిలియన్ల మంది అంధులు విద్యార్థులు ఉన్నారు.18 ఏండ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలలో 6.8 శాతం కంటి సమస్యతో బాధ పడుతున్నారు. 2020 నాటికి అంధత్వాన్ని నీవారించాలని 1976 లో అంధత్వ నియంత్రణ జాతీయ కార్యక్రమం ప్రారంభించారు.2025 నాటికి అందత్వం కలిగిన వారి సంఖ్య 0.25 శాతనికి తగ్గించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న అది సాధ్యం కాలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంధుల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలి. సామూహిక ప్రాంతాల్లో బ్రేయిలీ లిపినీ అందుబాటులో ఉంచాలి. అన్ని రకాల అందత్వం కలిగిన వారికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారి చేయాలి. ప్రభుత్వ సమాచారం, జీవోలు, చట్టాలు బ్రేయిలీ లిపిలో ముద్రించిఅందుబాటులోకి తేవాలి.అంధత్వం కలిగిన వారికి పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి.అంధత్వం కలిగిన వారిని అన్ని రంఘాలలో సమాన అవకాశలు కల్పించాలనీ కోరడం జరిగింది.జిల్లా కమిటీ సభ్యులు షేన్ బేగం, సుల్తాన్ రమేష్, వెంకటయ్య నాయకలు ఈశ్వర్ బుచ్చమ్మ, భాను , నాయుడు శ్రీనివాస్ రమేష్, రాజు, రజిత తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది



**చిట్యాల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనిచిట్యాల మండలంలోని మోడల్ పాఠశాలలలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలిసి వారు మాట్లాడుతూచలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారులక్ష్యాన్ని ఎంచుకుని కృషి, పట్టుదలతో చదవాలని చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియచేయాలని స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**● సంక్షేమ పథకాలు పేదలకు అందాలి ● కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 04(పీసీడబ్ల్యూ న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసి కట్టుగా కృషి చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. శనివారం బెజ్జంకి మండలకేంద్రంలోని సత్యార్జున గార్డెన్ లో నిర్వహించిన మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, గెలుపు లక్ష్యంగా అందరం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు మరింత చేరువ కావాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యతను ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గత పదేళ్ల లో కేసీఆర్ సాగించిన నిరంకుశ పాలన, ఏడాదిగా రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలన గురించి, పాలనలో తేడాలు గురించి వివరిస్తూ ప్రజలకు అవగాహన కలిగించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలన సాగించారని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకనే రాష్ట్రంలో ప్రజల అభీష్టానికి అనుగుణంగా ప్రజాపాలన సాగుతున్నదన్నారు. గత ప్రభుత్వం 200, 300 ఎకరాలు ఉన్న బడా రైతులకు కూడా రైతు బంధు ఇచ్చి ఈ పథకాన్ని దుర్వినియోగపర్చిందని ఎమ్మెల్యే విమర్శించారు., కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా అర్హులైన రైతులు మాత్రమే అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలు నిజమై నిరుపేదకు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం







చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి సంక్షేమ పథకాలు శరవేగంగా అమలుకు నోచుకుంటున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. పదేళ్లలో గత ప్రభుత్వం చేయలేని పనులకు ఈ ప్రభుత్వం 11 నెలల్లోనే చేయగలిగిందన్నారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి నాలుగేళ్ల గడువుందని, ఇచ్చిన హామీలన్నింటి పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.అందరికీ ఆరోగ్యం, ప్రతి పేదకు ఇల్లు అందించే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం విద్య,వైద్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను మర్చిపోయిందని, బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాల లు అనేకం అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమ కొనసాగుతున్నా వాటి సొంత భవనాలు నిర్మించాలన్న సోయి కేసీఆర్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రంగాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి వాటి అభివృద్ధి పాటుపడుతోంద న్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శించినప్పుడు సమస్యలు తెలుసుకొని మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. పదేళ్లలో మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు,పార్టీ బలోపేతం తదితర అంశాలపై పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఎమ్మెల్యే దశాదిశ నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నర్సయ్య, శ్రావణ్ కుమార్ , శ్రీకాంత్,సాదిక్, పులి శరత్ కుమార్, గుగ్గిళ్ల శ్రీనివాస్, జెల్ల ప్రభాకర్, మధుకర్ రెడ్డి, సందీప్,చెప్యాల శ్రీనివాస్, పర్శ సంతోష్, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

**● భూమ రాజేందర్‌కు సోషల్ ఫోరం ఆధ్వర్యంలో సన్మానం**



**ఖానాపూరం, జనవరి 04(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్లో పిజిటి ఎకనామిక్స్ గా పనిచేస్తున్న భూమా రాజేందర్ సెప్టెంబర్ లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అందుకున్న సందర్భంగా సోషల్ ఫోరం ఆధ్వర్యంలో వరంగల్ లోని శంభునిపేట హైస్కూల్లో సోషల్ టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్ జరిగిన సందర్భములో సన్మానించడం జరిగింది. ఎంఈఓ , హెచ్ఎం, సోషల్ ఫోరం రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వర్లు, రెహమాన్, జిల్లా అధ్యక్షుడు తాటిపాముల రమేష్ ,అశోక్, గఫర్,శ్రీనివాస్ , నటుడు రచయిత దర్శకుడు ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యరంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది

**● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**టేకుమట్ల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండలంలోని కస్తూర్బా గాంధీ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు , బెడ్ షీట్స్ లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శాయంపేట మండలంలో హాస్టల్ లో బస చేసినప్పుడు, చలి బాగా ఉందని, చల్లని నీటితో స్నానం చేస్తే చర్మ వ్యాధులు వస్తున్నాయని విద్యార్థులు తెలుపడంతో వారి సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వేడి నీటి కొరకు గ్లీసర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో మెస్, డైట్ చార్జీలు పెంచలేదని, ఆ ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలు పొందాలని సూచించారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నతంగా స్థిరపడి తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీడీఓ అనిత,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కత్తి సంపత్ గౌడ్ మండల నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ ప్రతినిధి: జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయితీ భవనాన్ని ఫిబ్రవరి 15లోగ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. అపుడే మార్చిలో బిల్లు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డు కంటే తక్కువ ఎత్తులో ఉన్నందున కింద సెల్లార్ పైన గ్రామ పంచాయతీ భవనం ఉండే విధంగా ఇంజినీరింగ్ అధికారులు రీ ఎస్టిమేషన్ చేయాలని సూచించారు. అందుకు మరో 10లక్షలు మంజూరు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. రాయగూడెం గ్రామానికి ఈ ఏడాది 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఏడాదిలోనే 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రూపాయల పంట రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గతంలో వ్యవసాయం చేయని భూములకు, రాళ్లకు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చిన





కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసారని, కానీ ఇప్పుడు ఇలా జరగకుండా నిజంగా వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వనున్నట్లు అది కూడా ఈ సంక్రాంతి నుండే ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో సన్నాలకు క్వింటాకు 500 బోనస్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని పేర్కొన్నారు. యాసంగిలో కూడా సన్నాలకు రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ఉగాది నుండి రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాలకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ అందరి ఆశీర్వాదం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

- లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు
- వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం
- సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు
- దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కేఏ పాల్



**ఖమ్మం, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకుపోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు. ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సర్పంచ్ లు, ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని, నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని, రైతాంగ సమస్యలు పరిష్కరించలేక , అంబానీ, ఆదాని, బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోవటం మానేశారని దుయ్యబట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు .బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని, యాడాదికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని, ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు.తమ్ముడు రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని, నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు లేవని, అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని, రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని, బాధ్యతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే ఆయన సవాల్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవటం దాచుకోవడానికే పరిమితమైందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధంగా ఉందని, అటువంటి వారికి భవిష్యత్తు ఉండదని అన్నారు.తులం బంగారం, లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. **100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా:-** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని, యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా , వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తాగునీరు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను పంపిణీ చేసిన నాయకులు

**హనుమకొండ ప్రతినిధి: జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని, యూత్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో కాజీపేట మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలోని 950 విద్యార్థినీలకు స్వీట్లు పంపిణీ చేసి, అనంతరం కడిపికొండ, తరాలపల్లి, మడికొండ లో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలకు సాయంత్రం కాలము స్నాక్స్ కోసం మూడు పాఠశాలకు కలిపి 35 వేల రూపాయలు సహాయాన్ని, బట్టుపెల్లి, కుమ్మరిగూడెం ప్రైమరీ స్కూల్ పిల్లల కి స్వీట్స్ కేఆర్ దిలీప్ రాజ్ జన్మదిన సందర్భంగా నాయకులు కడిపికొండ పాఠశాలకు బస్కే శ్రీలేఖ - కృష్ణ, తరాలపల్లి పాఠశాలకు కర్ర హరీష్ రెడ్డి, మడికొండ పాఠశాలకు బైరిలింగమూర్తి, వస్కుల శ్రీనివాస్ అందజేశారు. అనంతరం కాజీపేట మండల పరిధిలోని 154 మంది పిల్లల కి పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలకు యూత్ నాయకులు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నిధులు సమకూర్చి విజయవంతం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బస్కే ప్రణయ్, కాజీపేట










మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోగి కృష్ణ, దాసరి కార్తీక్ యాదవ్, 45 డివిజన్ యూత్ అధ్యక్షులు దామరో ప్పుల హరిచం దర్, పైడిపాల శ్రీనివా స్, బుర్ర మధు, యూ త్ నాయకులు ఆకా రపు శివాజీ , బస్కే రవి,జక్కుల రాజు, జక్కుల హరీష్, రాహుల్ , దాసరి సాయి,మోజేష్, నరేష్ మరియు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు లూయిస్ బ్రెయిలీ

- అంధులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- అంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా..
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య











**హనుమకొండ ప్రతినిధి, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంధుల కోసం లిపిని సృష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహానీయుడు లూయిస్ బ్రెయిలీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిషత్ సమావేశ భవనంలో తెలంగాణ అంధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. లూయిస్ బ్రెయిలీ చూపు కోల్పోయి నందుకు నిరాశ చెందకుండా చూపులేని వారికోసం ప్రత్యేక లిపిని ఆవిష్కరించి ఆరాధ్య దైవంగా నిలిచాడని కొనియాడారు. నేటి ఆధునిక ఆవిష్కర్తలకు బ్రెయిలీ స్ఫూర్తి ప్రదాత అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడిన మీలో ప్రతి ఒక్కరు ఇతర విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి చేయూత నందించి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంధులకు అండగా నిలుస్తోందన్నారు. అంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అంధుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బ్రెయిలీ లూయిస్ జన్మదినం సందర్భంగా రక్త దానం చేసిన చేసిన అంధులను ఎంపీ అభినందించి వారికి సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిడబ్ల్యూఓ బి రాజమని, హన్మకొండ డిడబ్ల్యూఓ జయంతి, భూపాలపల్లి డిడబ్ల్యూఓ చెన్నయ్య, ప్రమోద్ హాస్పిటల్ ఎండి వెంకట్ రామ్ రెడ్డి, అనురాగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు అనిత రెడ్డి, తెలంగాణ అంధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల, జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం వెంకట్రావుపల్లిలో మృతిచెందిన గుండ దినేష్ గారి తండ్రి (గుండ రమేష్) , చైన్ పాక గ్రామానికి చెందిన (అలివేలు వెంకట్ రెడ్డి) కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతి చెందగా వారి కుటుంబాలను చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వారి వెంట జిల్లా అధికారప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధానకార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, ఓబీసీ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోట్ల రవి,మాజీ కో ఆప్షన్ సభ్యులు రాజ్ మొహమ్మద్,అల్లం రాజుతదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**జగిత్యాల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలో అన్ని వైపులా రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 32వ వార్డులో రూ.20 లక్షలు, 33వ వార్డులో రూ.20 లక్షల నిధుల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం భూమి పూజ చేశారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ కోరే గంగమల్లు, శంకర్ పాల్గొన్నారు.

## లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**జగిత్యాల, జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ పరిశోధన, శిక్షణ కేంద్రంలో నిర్వహించిన లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకల్లో జగిత్యాల డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. 2025 బ్రెయిలీ క్యాలెండర్ను ఎమ్మెల్యే ఆవిష్కరి ంచారు. కార్యక్రమంలో డీడబ్ల్యూడీవో డాక్టర్ నరేశ్ పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందడమే ప్రభుత్వ లక్ష్యం

- సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన,
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంక్షేమ పథకాల అమలులో అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు ధర్మసాగర్ మండల కేంద్రంలో రూ. 35 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 19మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 19 లక్షల 2వేల 204 రూపాయల విలువగల చెక్కులను, అలాగే 16మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 4లక్షల 98వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడ పిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు రూ. 1లక్షా 116 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులు ఎవరికీ కూడా రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, నేరుగా లబ్ధిదారుల ఇంటికి చేర్చే బాధ్యత నాదని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఎవరైనా సంక్షేమ పథకాలలో కానీ, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కానీ అవినీతికి పాల్పడితే వెంటనే తన దృష్టికి తుసుకురావాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి రూ. 10కోట్ల రూపాయలు ఈజిఎస్ నిధులు మంజూరు అయ్యాయని, ఈ నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఇందులో భాగంగానే ధర్మసాగర్ మండల కేంద్రంలో 35లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని త్వరలోనే మరిన్ని రోడ్లు కూడా నిర్మాణం చేసుకుందామని తెలిపారు. గత 15ఏళ్లుగా నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని కావున నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు కావాలని దానికి మీ అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లు ఊడ్చి నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు



**జగిత్యాల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమగ్ర శిక్షా ఉద్యోగులు కొన్నిరోజులుగా జగిత్యాలలో సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం వారు వినూత్న నిరసన తెలిపారు. వారిని రెగ్యూలరైజ్ చేస్తూ. పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు.

## జగిత్యాల ఎమ్మెల్యేని కలిసిన TGRTC విశ్రాంత ఉద్యోగులు



**జగిత్యాల, జనవరి 4( పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాలకు చెందిన TGRTC. (రిటైర్డ్ ) విశ్రాంత ఉద్యోగులు జగిత్యాల MLA సంజయ్ కుమార్నుశనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణ సంఘం కొరకు స్థలం కేటాయించాలని సంజయ్ కుమార్ను కోరారు. సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించివారికి స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. సంజయ్ కుమార్ విశ్రాంత ఉద్యోగుల సంఘం 2025 డైరీ ఆవిష్కరించారు.

## ఆర్బీఐ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**జగిత్యాల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శనివారం తన చాంబర్ లో ఆర్బీఐ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.కలెక్టర్ జిల్లా ప్రజలకు బ్యాంకింగ్ గురించి అవగాహన కల్పించడానికి ముఖ్యమైన సందేశాలను అందించారు. బ్యాంకింగ్ సేవలు, సదుపాయాలను సక్రమంగా ఉపయోగించు కోవడం, అలాగే డిజిటల్ పేమెంట్స్, ఫైనాన్షియల్ లిటరసీపై చర్చ జరిగింది.

## వార్డు ఆఫీసర్లు మెరుగైన సేవలందించాలి: కమిషనర్

**కరీంనగర్ టౌన్, జనవరి 04(పిసిడబ్ల్యూ న్యూస్):** వార్డు ఆఫీసర్లుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో ఇటీవల వార్డు ఆఫీసర్లుగా నియామకమై శిక్షణ పూర్తిచేసిన అధికారులతో శనివారం రోజు నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న నూతన ఉద్యోగులకు 60 వార్డులో విధి నిర్వాహణ బాధ్యతలు అప్పగించారు. విధి విధానాలు, చేపట్టాల్సిన బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు.



## ప్రభుత్వ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఏపిఓ డేవిడ్ రాజు



**అశ్వారావుపేట: జనవరి 4(పిసిడబ్ల్యూ న్యూస్):** అశ్వరావుపేట మండలం అనంతారం లో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి ఎమ్మెల్యే, జారే ఆదినారాయణ మాట్లాడుతూ,విద్యార్థినిలు 100 శాతం ఫలితాలు సాధించాలని శనివారం నాడు అనంతారంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతొ ఐటీడీఏ అధికారులు ఏ పీ ఓ జనరల్ డేవిడ్ రాజు సందర్శించారు. విద్యార్థులు తయారుచేసిన అగ్రికల్చరల్ ప్లాంట్స్, మరియు సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయని ఎక్కువగా కష్టపడాలని విద్యార్థులను కోరారు. ఏపీ జనరల్ డేవిడ్రాజు మాట్లాడుతూ... క్రమశిక్షణతో విద్యార్థినిలు అందరూ చదివి పదవ తరగతి లో జిపి 10/10 మార్కులు సాధించాలని కోరారు. మాకు బోధించడానికి ఇంగ్లీష్ మాస్టర్ లేరని విద్యార్థినీలు కోరగా వెంటనే ఇంగ్లీష్ టీచర్ని నియమించేందుకు ఏర్పాట్లు చేస్తానని ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ అన్నారు. అశ్వరావుపేట మండలం నల్లబాడు జిపిఎస్లో పిల్లలకు చదువులు చెప్పట్లేదని, మధ్యాహ్న భోజనం మెను సరిగ్గా నిబంధనలు పాటించటం లేదని, టీచర్లు వచ్చి సొంత పనుల మీద వెళ్ళిపోతున్నారని కొంతమంది ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఏపీవో జనరల్ డేవిడ్రాజు అనంతారం హెచ్ఎం సరోజినీ ని నల్లపాడు జిపిఎస్ పరిస్థితి ఏంటి అని అడిగారు. అందుకు ఎక్కువ టైం లో సెలవులు పెడుతున్నారని దానివల్ల పిల్లలకు బోధన సరిగా ఇవ్వలేకపోతున్నారని తెలిపారు. దీంతో నల్లబాడు జిపిఎస్ హెచ్ఎం కోటేశ్వరావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ డి బాపనయ్య, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, హెచ్ఎం సరోజినీ, వార్డెన్ బాపనమ్మ, టీచర్లు దసరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిపల్లి సూరిబాబు, పాయం శివ ఆజ్మీర లక్ష్మయ్య ఆరిపల్లి ప్రభాకర్ కొప్పుల సత్యనారాయణ మాలోత్ రాజు అజ్మీర్ వెంకన్న బాబు బుక్య ప్రసాద్ అజ్మీర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొర్రూర్ ప్రతినిధి, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ హనుమాన్ల రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్లో ప్రత్యేక కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి, ఎస్ టి ఐ రజిత ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలియజేశారు.బస్టాండ్లో ఉన్న సీసీ కెమెరాలు మరియు నీటి సమస్యలను గతంలో డిపో మేనేజర్ పద్మావతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మామ గారు డా రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగావెంటనే బస్టాండ్ లో ఉన్న సమస్యలకుపరిష్కారం కోసం రూ. 1 లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ చర్య ప్రజలకు సహకారం అందించడంలో గొప్ప ఉదాహరణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, ఆర్టీసీ సిబ్బందిలు పాల్గొన్నారు.




## యండి యాకూబ్ మరణం ఎర్రజెండా ఉద్యమానికి తీరనిలోటు

- అమరవీరుల స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం కోసం కడవరకు పోరాడుతాం
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
- అమరజీవి మృతదేహంపై ఎర్రజెండా కప్పి ఘననివాళి



**నర్సంపేట, జనవరి 04(పీసీడబ్ల్యూ న్యూస్):** అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం తెచ్చేందుకు కడవరకు పోరాడుతామని అదే అమరులకు ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అనారోగ్యంతో అమరులైన రేబల్లే గ్రామానికి చెందిన కామ్రేడ్ మహమ్మద్ యాకూబ్ మృత దేహాన్ని సందర్శించి ఎంసిపిఐ(యు) జిల్లా డివిజన్ మండల నాయకత్వం పార్టీ ఎర్రజెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరుడు కామ్రేడ్ మహమ్మద్ యాకూబ్ ఎర్ర జెండా పట్టుకుని మద్దికాయల ఓంకార్ తో అడుగుజాడల్లో నీతిగా నిజాయితీగా నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసిన గొప్ప కార్యకర్త అని నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ విధానాలను తూచా తప్పకుండా అమలు చేసి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన త్యాగధనుడని అనేక ఆటుపోట్లు ఎదురైన తొలి శ్వాస విడిచే వరకు ఆశయ సాధన కోసం నిలబడిన కామ్రేడ్ అని కష్ట కాలంలో పార్టీని కాపాడడం కోసం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడిన కామ్రేడ్ యాకూబ్ మరణం పార్టీకి రేబల్లె ప్రజలకు తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. అమరజీవి కామ్రేడ్ యాకుబ్ ఆశయ సాధనకు కార్యకర్తలు ప్రతిన బూని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ డివిజన్ నాయకులు బుడిమే సురేందర్ పెరబోయిన ఐలోని మాజీ సర్పంచులు ఎండి హుస్సేన్ గీసపాక కొమురయ్య తదితరులతో పాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. **అమరజీవి కామ్రేడ్ ఎలకంటి చిన్న ఎల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన ఎంసిపిఐ(యు) నాయకత్వం...** ఎంసిపిఐ(యు) సీనియర్ కామ్రేడ్ ఎలకంటి చిన్న ఎల్లయ్య అనారోగ్యంతో చనిపోగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అమరజీవి చిన్న ఎల్లయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి పార్టీ జెండాను కప్పి సంతాపం ప్రకటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తో పాటు పార్టీ సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు కన్నం వెంకన్న డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు ఎల్లబోయిన రాజు స్థానిక నాయకులు తడక కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలకు ఎంపిక అయిన వారిని అభినదించిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలు ఎంపిక అయన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ పోలీస్ ప్రదాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి ఆకాంక్షించారు. హెడ్ కానిస్టేబుల్ రాములు, ఉపేందర్ రాజు, మొయినుద్దీన్, నసీముద్దీన్, శంకరయ్య, సయ్యద్ తకీయుద్దన్, పోచయ్య, లాల్ సేవ పథకం కి ఎంపికయ్యారు. యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం





● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం లోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని148 మంది అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నుండి 1కోటి 48 లక్షల 17168 రూ చెక్కులను మరియు122 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ 36లక్షల 55వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్ఓసిల ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 64 మంది లబ్ధిదారులకు 1 కోటి 21 లక్షల 91 వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 1483 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 84 లక్షల 72 వేల 28 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించుటకు వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో చేపట్టబోవుచున్నాము అని తెలిపారు.కాకతీయ టెక్స్టైల్ పార్కులో కొత్త కంపెనీలు తీసుకురావడానికి ముఖ్యమంత్రి ఆయా కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. త్వరలోనే కొత్త కంపెనీలు రాబోతున్నాయి. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.బి ఆర్ ఏస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు.గత 10 సంవత్సరాల బి ఆర్ ఏస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చారని తెలిపారు.నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం,సీఎంఆర్ఎఫ్ లో బీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడినారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వాణిజ్య పనుల శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నా వంతు కృషి చేస్తా జెసి ఎస్ మధుసూధన చారి వెల్లడి

● తెలంగాణ వాణిజ్య పనుల శాఖ

నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్




**కరీంనగర్ జిల్లా, జనవరి 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం రోజు కరీంనగర్ పట్టణంలో టీఎన్జీవోస్ ఉద్యోగ భవనము లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్ మధుసూదన చారి కి కలిసిన సందర్భంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి బిక్షపతి ఆధ్వర్యంలో వాణిజ్య పనుల శాఖ కరీంనగర్ ఉమ్మడి జిల్లాల జాయింట్ కమిషనర్ ఎస్ మధుసూదన చారిని కలిసి వాణిజ్య పనుల శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు మీ వంతు కృషి చేయాలని ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే పరిష్కారం కొరకు మీ వంతు కృషి చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్ మధుసూధన చారిని శాలువాతో పుష్పగుచ్ఛాలతో సన్మానం చేసినారు కరీంనగర్ వాణిజ్య పనుల శాఖ అధికారి హరి చరణ్ కు కూడా ఈ సందర్భంగా సన్మానం చేసిన వారిలో ఉద్యోగ సంఘ నాయకులు జి బిక్షపతి ఏ అనిల్ కుమార్ ముప్పిడి శ్రీనివాస్ పోల్సని శ్రీనివాసరావు ఎంఎ భారీ జగన్మోహన్ రెడ్డి కృష్ణవేణి సునీత నవ్య సప్న అనిల్ ఉపవాణిజ్య పనుల అధికారి రాజేందర్ తో పాటు ఇతర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు జి బిక్షపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కొన్ని సంవత్సరాల నుండి వాణిజ్య పనుల శాఖ కార్యాలయంలో ప్రమోషన్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలను సంఘం ద్వారా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు టిసిటిఎన్జీవోస్ సంఘం ఎంతో కృషి చేయటం వలన ఈ మధ్యకాలంలో జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా సీనియర్ అసిస్టెంట్లకు ఎ సి టి ఓ ప్రమోషన్లు ఇప్పించిన ఘనత టిసిటిఎన్జీవోస్ సంఘానికి దక్కిందని ప్రమోషన్లు ఇవ్వడంలో కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు వాణిజ్య పనుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ రజ్వి తెలంగాణ వాణిజ్య పనుల శాఖ స్పెషల్ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి వాణిజ్య పనుల శాఖ సెక్రెటరీ అడిషనల్ కమిషనర్ సునీత జాయింట్ కమిషనర్ రవి అందరి సహాయ సహకారాలతో తెలంగాణ అంతట వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ ప్రమోషన్లు లకు సహకరించిన అధికారులు అందరికీ టి సి టి ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేశారు కొత్తగా తెలంగాణ రాష్ట్ర అంతట అన్ని జాయింట్ కమిషనర్ మరియు వాణిజ్య పనుల శాఖ కార్యాలయాలలో పదవి బాధ్యతలు చేపట్టిన ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖమ్మం జిల్లా దూపదీప నివేదన అర్చక సంఘం 2025వ సంవత్సరం నూతన ఆంగ్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి/ఖమ్మం , జనవరి 04(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం యొక్క 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలండర్ ను ఈ రోజు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు .ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ధూప దీప నివేదన అర్చకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం 2025 వ సంవత్సరంలో అభివృద్ధి పథంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి భగవంతుని అనుగ్రహం కావాలని, అర్చకులందరూ రాష్ట్రం సుభిక్షంగా సుసంపన్నంగా సర్వతో ముఖాభివృద్ధి జరిగే విధంగా భగవంతున్ని అర్చించాలని అర్చకులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నావజ్జల ప్రసాద్ శర్మ మంత్రి గారిని శాలువతో సత్కరించారు. ఖమ్మం జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ధూపదీప నైవేద్య అర్చకుల పలు సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లారు.గ్రామీణ ప్రాంత దేవాలయాలలోని అర్చకులపై రాజకీయ పార్టీల ఒత్తిడి పెరుగుతున్నదని, గ్రామీణ ప్రాంత దేవాలయాలలో అర్చకత్వం నిర్వహిస్తున్న అర్చకులకు సరియైన ఆదాయం లేక అర్చకుల జీవనం కష్టతరంగా మారుతున్నదని ఇట్టి విషయంపై తెలంగాణ ప్రభుత్వం అర్చకులను ఆదుకునే విధంగా గ్రామీణ ప్రాంతాలలో ధూపదీప నైవేద్యాలు నిర్వహిస్తున్న అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ సరియైన వేతనాన్ని అందించాలని అభ్యర్థించారు. మంత్రిగారు అర్చకుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. అనంతరం నిర్వహించినటువంటి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వీరాస్వామి వివిధ మండలాల నుంచి వచ్చినటువంటి అర్చకులకు 2025 కాలసూచికను అందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు,కల్లూరు మండలం అర్చక సంఘం అధ్యక్షులు ఇంగువ పూర్ణానంద శర్మ, కొనిజర్ల మండలం అర్చక సంఘం అధ్యక్షులు అనిపెద్ది యశ్వంత్ శర్మ, ఖమ్మం రూరల్ మండలం అర్చక సంఘం అధ్యక్షులు అవధానుల సీతారామ శర్మ,బోనకల్లు మండలం అర్చక సంఘం అధ్యక్షులు గూడా పాండురంగయ్య శర్మ, తిరుమలాయపాలెం మండలం అర్చక సంఘం అధ్యక్షులు కురుమేటి రామకృష్ణ శాస్త్రి, నేలకొం డపల్లి మండలం అర్చక సంఘం అధ్యక్షులు చిలుకూరు వెంకట నాగ మూర్తి, రఘునాధపాలెం మండలం అర్చక సంఘం అధ్యక్షు లు గణపతిబొట్ల లక్ష్మీనారాయణ శర్మ, ఎర్రుపాలెం మండలం అర్చక సంఘం అధ్యక్షులు కొత్తూరు రాజేశ్వర శర్మ, రాష్ట్ర సంఘం కార్యవర్గ సభ్యులు ఇంగువ సంగమేశ్వర ప్రసాద్ శర్మ, నందుల ఉదయ్ శర్మ, అర్చకులు శివ జానకి రామ శర్మ, తేరాల కృష్ణ ప్రసాద్ శర్మ, ఉమేష్ వాజ్పేయి శర్మ, కాశావద్దల భాను ప్రకాష్ శర్మ, బిజమల్ల రాధాకృష్ణ శర్మ, ఇంగువ వాసు శర్మ, ముడుంబై చక్రాచార్యులు, శ్రీనివాసచారి, పంచముఖ చారి, తాటికొండ కృష్ణమాచారి, పాలవంచ నాగయ్య, పాలవంచ శ్రీకాంతు, వేదాంతం రామకృష్ణ ప్రసాద్ శర్మ తదితర అర్చకులు పాల్గొన్నారు.

## జింఖానా గ్రౌండ్‌లో మహా ధర్నాకు సిద్ధం కావాలి

- సమగ్ర శిక్షా ఉద్యోగులకు అండగా ఉంటా..!!
- పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం జరగాలి
- సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన దీక్షలో డాక్టర్ కే ఏ పాల్



**ఖమ్మం, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్లో 20వేల మంది ఉద్యోగులతో మహాధర్న నిర్వహిస్తానని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కే ఏ పాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఖమ్మం కలెక్టరేట్ వద్ద గత 25 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నసమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చేసిన హామీ నిలుపుకోవాలని , చాలి చాలని వేతనాలతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం వారికి న్యాయం చేయకపోగా గత 25 రోజులుగా దీక్షలు చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం అవకాశవాది రాజకీయమని విమర్శించారు. వచ్చే పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో తమ్ముడు రేవంత్ రెడ్డికి తను అంటే ఏమిటో చూపిస్తానని హెచ్చరించారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రజాశాంతి పార్టీ అండగా ఉంటుందని, రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధం కావాలని, గ్రూప్ ల వారిగా ఏర్పడి గ్రామంలో ఉన్న ప్రజలను ఐక్యం చేసి ప్రజాశాంతి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, గెలుపొందిన గ్రామంలో 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో తలపెట్టే మహా ధర్నా నిర్వహించి తమ తడాకా చూపిస్తామని హెచ్చరించారు.

## సంవిధాన్ బచావో సంవిధాన్ జిందాబాద్...

- భారీ ఎత్తున మైనారిటీ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు...ఇమ్రాన్ ప్రతాబ్ గరి...




**కరీంనగర్,జనవరి 05(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబద్ ఖులి ఖుతుబ్ షా మైదానం లో సాయంత్రం 6 pmకు సంవిధాన్ బచ్చవో సంవిధాన్ జిందాబాద్ అనే నినాధం తొ 20 వేల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుల కార్యకర్తల తో పబ్లిక్ మీటింగ్ కి ముఖ్య అతిధిగా నేషనల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ (రాజ్యసభ సభ్యులు) ఇమ్రాన్ ప్రతాప్ గరి, వస్తున్నారు బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత బాబ సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాని రూపుc మాపే విధంగా చేస్తున్న ప్రయత్నని తిప్పి కోటే విధంగా ఈ పబ్లిక్ మీటింగ్ ఉదేశం. కావున రేవు జరగ బోఎ బహిరంగా సభకు ఉమ్మడి జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ sc సెల్ st సెల్ ముఖ్యంగా మైనారిటీ సెల్ వాళ్ళు అందరు వచ్చి దగా ఖోరు బీజేపీ చేస్తున్న దమన కాండను తిప్పి కోటే విధంగా విజయవంతం చేయగలరని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ పక్షాన కోరుచున్నాను.ఎండి.తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్...

